# కీ. శే. శ్రీ కిడాంబి రఘునాధ్ గారి సంస్మృతి
## (తనియ)

**కిడాంబి రఘునాధోఽసౌ  సాత్త్విక స్సజ్జనః పుమాన్ ।**
**కీర్తిశేషః పరంప్రాప స్వాచార్యస్య పదాంబుజౌ॥**

శ్రీమత్కిడాంబి వంశ్య సంజాతులు,  సజ్జనులు ,  సాత్త్వికులు,  సంగీత సాహిత్యాది కళా పరిపూర్ణులైన  రఘునాధ్ గారు  పరలోక వాసులై  వారి వైష్ణవ సంప్రదాయానుసారముగా స్వాచార్య పదాంబుజముల చేరి శాస్వత వైకుంఠ వాసులైరి.

**సుశీలతా సుసంపన్నః సదాపన్న హితంకరః ।**
**కారుణ్య హృదయసౌమ్యః శాంత భావ సమన్వితః ॥**

శ్రీరఘునాధుల వారు  సౌశీల్య సంపన్నులు ,  సౌమ్యులు ,  హితులు, స్నేహితులు, పరమ కారుణ్య మూర్తులు,  శాంత భావ సమన్వితులై వర్థిల్లిరి.

**సంపాదకశ్చిరం భూత్వా "తెలుగుజ్యోతి" పత్రికామ్ ।**
**యః ప్రాచుర్యం వరం ప్రాప ప్రకటీకృత్య విస్తృతామ్ ॥**

వారు చిరకాలము,  తెలుగు కళా సమితి వారి ఆంధ్ర సారస్వత ద్వైమాస పత్రిక అయిన తెలుగు జ్యోతికి సంపాదకులై, దీనిని అత్యుత్తమ రీతిగా ప్రచురించి  బహుళముగా విస్తరింప జేసిరి.

**(తే.గీ.) ఆర్య! రఘునాధ వరకిడాంబ్యమల వంశ్య**
**శుద్ధ చరితుడ! మిత్రమా సూనృతుండ**
**పరమ పదమందితి చిరుత ప్రాయముననె**
**అవుర! అరయు గావుత త్వదీయాత్మ శాంతి .**

**బ్రహ్మశ్రీ కాశీనాథుని మహేశ్వర ప్రసాదః**